సాయంకాలమైంది.

అవధాన్లుగారింట్లో నిశ్శబ్దంగా వుంది.

అవధాన్లు మధ్యాహ్నం భోజనం కాంగానే నడవాలో ఉయ్యాల బల్లమీద పడుకుని రెండు గంటలు నిద్రపోవటం... లేవంగానే దొడ్లో పొదులు వగైరా గృహకార్యక్రమాలలో మరో రెండు గంటలు... ఊరివారి కష్టసుఖాల చర్చ ముగించి రాత్రికి ఇల్లు చేరటం రోజు వారీ కార్యక్రమం.

ఆ రోజు అవధాన్లు సాయంకాలం కాంగానే రచ్చ బండదగ్గరకు వెళ్లిపోయ్యాడు.

అవధాన్లు విధవప్పగారు తల చెడింది దగ్గరనుంచీ తమ్ముడింట్లోనే వుంటున్నది. అప్పగారు సుబ్బమ్మ అంటే అవధాన్లుకి గౌరవము. పైరంత భయభక్తులుకూడాను.

సుబ్బమ్మగారి దేహమేకాదు నోరుకూడా పెద్దదే.

సుబ్బమ్మగారు రాత్రి వంటకోసం స్నానం చేసి మడి కట్టుకోటానికి పెరటిలో బావి దగ్గర చిన్న గుడ్డముక్క చుట్టుకుని పదోసారి చాదతో నీళ్ల "కృష్ణ! కృష్ణ!" అంటూ నెత్తిన గుమ్మరించుకుంది.

అవధాన్లు ద్వితీయ కళత్రం శారద వంటింట్లో కూర తరుగుతున్నది.

అవధాన్లు ముగ్గురు పిల్లలు మూడు పనుల్లో వున్నారు.

క్రమబద్ధంగా పనులు జరిగే విషయంలో ముందు అవధాన్లు ఇంట్లోనే చూడాలి

హరి చదువుకోటానికి పంతులుగ ంటికి వెళ్లాడు. చదివేది అయిదవ తరగతి అయినా ప్రయివేటు ఒక్కరోజూ మ నడు.

విమల పక్కింటికి పెత్తనాలకు వెళ్లింది. వండటానికి మేనత్త పైపనులకు పిన్ని, అక్క వుండబట్టి యివతల చెంబు అవతల పెట్టే అవసరంలేదుమరి.

నీరద లాంతర్లు బుడ్డిదీపాలు ముగ్గు చిప్ప పాతగుడ్డ తీసుకుని తుడవటానికి కూర్చుంది.

పరధ్యాన్నంగా కొడికట్టిన దీపం బొడ్డు నలుపుతున్నది. కారణం... ఎవరూ వినకుండా అక్క చెవిలో ఏదో చెప్పి, అవతలికి జారుకున్నాడు హరి.



"అక్కా ! గోపీ సాయంత్రం నిన్ను కోవెలలో కలుసుకోమన్నాడు. ఎవరికీ చెప్పకు మీ అక్కకే అని కూడా చెప్పాడు. నీవు రాకపోతే తాను వచ్చినంత ఒట్టు." హరి అక్క చెవిలో చెప్పింది యీమాటే, విన్నదగ్గరనుంచీ పరధ్యానంగా యిప్పటివరకూ ఆలోచిస్తూనే వుంది నీరద.

గోపీని కలుసుకున్నట్లు తెలిస్తే యింట్లో వాళ్ళ సంగతి అటువుంచి నలుగురు నాలుగు మాటలు ముఖాన అనేస్తారు, గోపీ పరాయివాడేం కాదు. చిన్నతనంలో కలసి చదివారు ఆడారు. కాని... ఈనాడు పెద్దవాళ్ళయారినే పెద్ద అడ్డంకువుందే యిరువురిమధ్య ... ! ఎంత బలమైన స్నేహమయినా వయసు రాతిసిలాంటిది. వికటాట్టహాసం చేస్తుంది. విరుచుకు పడుతుంది. ఒక ఆడ ఒక మొగ స్నేహంలో వుండే...

దీర్ఘంగా ఆలోచిస్తూ దీపం బొడ్డు నలుముతున్న నీరద చటుక్కున తల ఎత్తింది.

"నాలుగురోజుల్లో మూడుముళ్ళు పడి పరాయి ఇంటికి వెళ్ళవలసినదానివి, ఎంత జాగ్రత్తగా వుండాలి? ఆడపిల్లకు యింత పరధ్యానం పనికిరాదు. ఇందాకనుంచీ చూస్తున్నాను. అసలు సంధ్యవేళ ఏమిటా ఆలోచన? పైగా నులిపిన బొద్దే నలుపుతూ కూర్చుంటివి, అవతల చీకట్లు ముసురుతున్నాయి దీపాలు వెలిగించే వేళ దీర్ఘంగా మీనమేషాలు లెక్కపెడుతూ కూర్చోటం యీ ఇంట రాణులకే చెల్లింది. అందుకే పెద్దలు అదేదో సామెత చెప్పినట్లు చెప్పే పెట్టారు. దేనికయినా పెట్టిపుట్టాలి. హ్హా ..! ఎవరినన్నాల్సిన పనే ముంది. దేముడు కొందరి ముఖాన ఆనందం మరి కొందరి ముఖాన దుఃఖం రాసిపెట్టి పెట్టాడు."

సుబ్బమ్మ చంకన బిందె తడిబట్టతో నీళ్ళు కారుతూ గుమ్మంలో నుంచుని అనవలసిన నాలుగు మాటలూ అని ఓ చూపు గుమ్మంలోపల నుంచున్న శారదపై చూచి వంట గదిలోకి వెళ్ళిపోయింది.

ఎదురు జవాబులు యివ్వటం నీరద తత్వం కాదు. ఎదురు చిన్నమాట అన్నా సుబ్బమ్మ వూరుకోదు. మరో పావుగంట పురాణం విప్పి వెళుతుంది.

గబగబ లాంతరు గ్లాసులు తుడచి కిరసనాయిలు డబ్బాకోసం గూటి దగ్గరకు వెళుతూ (పిన్నివైపు చూచింది.) సవతితల్లివైపు చూచింది. చేతిలో మల్లెపూలదండ పట్టుకుని నుంచున్న శారద ముఖం ముడుచుకుని వుంది. సరీగా కనపడటంలేదు కాని నల్లబడికూడా వుంటుంది

నీరద తనని చూడటం గమనించి. . "నీరదా! యిదిగో చెండు" అంది తన చేతితో పూలమాల చూపుతూ.

"చెయ్యి కడుక్కువస్తాను." కిరసనాయిలు డబ్బాలోంచి సీసాలోకి తోడుతూ అంది.

శారద పూలమాల పట్టుకుని అక్కడే నుంచుంది.

నీరద దీపాలు వెలిగించంగానే చెండు తీసుకుని తలలో పెట్టుకుంది. వంట గదిలోకి వెళుతున్న శారదను చూచి ... "పిన్ని అని ఎలా పిలవను? నాకన్నా యేడాది చిన్నది. తనను చూచి మొదట్లో బెరుకుగా వుండేది. తరువాత తరువాత బెరుకుతనం పోయి (నీరదా) పేరుపెట్టి పిలిచేటంత దగ్గరయింది. తనుమటుకు అటు పేరుపెట్టి పిలవలేక పిన్ని అనలేక అలాగే రోజులు గడిపేస్తున్నది." నిట్టూర్పు విడుస్తూ అనుకుంది. అంతలో గోపీ విషయం గుర్తుకొచ్చింది.

తను కలుసుకోకపోతే గోపీ బాధపడతాడు. ఎలాగో ఓలాగు వెళ్ళి ఇహ నిన్ను చూడటానికి రాను గోపీ ! అని చెప్పాలి కోవెలకు వెళ్ళాలంటే. మంచి నీళ్ళు తెచ్చే నెపంతో కరణంగారింటికి బైలుదేరితే మధ్యలో కోవెల దగ్గర ఆగవచ్చు.

నీరద ఓ నిశ్చయానికి వచ్చి వంట గదిలోకి వెళ్ళింది.

"అత్తయ్యా ! మంచినీళ్ల బిందెలో పాచిడు వచ్చింది, ఓ బిందె మంచినీళ్ళు తెస్తాను." అంది ఖాళీ బిందె చంకన పెట్టుకుని బైలుదేరుతూ.

సుబ్బమ్మ పొయ్యిలో కట్టెలు ఎగదోస్తూ ... "ఒక్కపూట ఇంట్లో నీళ్ళు తాగటానికి పీక పట్టుకుంటుంది. కాస్త చవ్వగా వుంటాయి. అంతేనా?

కొందరికి - ఎందరికో

కొందరికి ఉంటాయి మిద్దెలు మేడలు
అందులో ఉండేవారు ఉన్నా లేకున్నా
ఎందరికో ఉండవు పూరిగుడిసెలైనా
అందులో ఉండేవారెందరో ఉన్నా
కొందరికి ఉంటాయి వలసినన్ని దుస్తులు
వారు ధరించేది సగం శరీరానికే అయినా
ఎందరికో ఉండవు చింపిరి పీలికలైనా
వారి వంటికి బట్టలు ఎంతో అవసరమైనా
కొందరికి ఉంటాయి విందులు కొల్లలుగా
ఆరగించడానికి వారికి ఆకలి ఉన్నా లేకున్నా,
ఎందరో ఉంటారు నిత్యం పస్తులు
మూడు పూటలా తిండి ఎంతో అవసరమున్నా
ఉన్నవారికే అన్నీ సమకూరడం
లేనివారి కేవీ అందకపోవడం
సృష్టిలోని మర్మమా
మానవ సృష్టియా ?

— ఎల్. మాలకొండయ్య

ప్రొద్దుపోయింది అంతదూరం ఆడపిల్లవు ఒంటరిగా వెళ్ళటం. పోనీ విమలనన్నా వెంటబెట్టుకెళ్ళు." అంది.

అప్పుడే గదిలో అడుగుపెట్టిన విమల "ఎవరితో మాట్లాడుతున్నావు అత్తయ్యా!" అంది బలవంతాన నవ్వు దాచుకుంటూ.

నీరద వెళ్ళిపోయినట్లు గ్రహించుకొని ... "మనుషులతోకాదు. వాళ్ళెట్లాగూ మాట్లాడరు. గోడలు, తలుపులు వాటితో." కోపంగా అంది సుబ్బమ్మ.

"కాలక్షేపమేకదా కావలసినది. ఎవరయితే నేమిలే" అంటూ చల్లగా అవతలికి జారుకుంది.

"దాని వరస అట్లా దీని వరస యిట్లా హ్హా!" అనుకుంది సుబ్బమ్మ యీతఫా లోలోపలే.

* * *

రంగనాయకుని కోవెల దగ్గరవుతూనే నీరద అడుగులు మెల్లిగా వేయటం మొదలుపెట్టింది.

కోవెలముందు ఆగి నలువైపులా ఓసారి చూచింది. దారమ్మట ఎవరూ పోవటంలేదు తృప్తిగా ఓ నిట్టూర్పు విడచి లోపలికి అడుగ పెట్టింది.

మెట్లమీద కూర్చున్న గోపీ పరధ్యానంగ ఆకులు గిల్లుతున్నాడు.

చంకన వున్న బిందె మెట్టుమీద నెమ్మదిగా మెట్టుమీద పెట్టి "గోపీ!" అంది నీరద.

ఒక్క వుదుకున లేచి గబుక్కున నీరద రెండు చేతులు పట్టుకున్నాడు. గోపీ ముఖంలో అలసట ఆందోళన గూడుకట్టుకున్నాయి. భారంగా ... "నీరదా!" అన్నాడు.

"ఏమయింది గోపీ ?" మృదువుగా గోపీ చేతుల్లోంచి తన చేతులు తీసేసుకుంటూ అడిగింది.

"ఏం కావాలి నీరదా ! నీ పెళ్ళి...నీపెళ్ళి..."

ఆవేశంగా వూగిపోతున్న గోపీని చూచి మెల్లగా నవ్వింది.

"ఓ ... అదా ! అవును...పెళ్ళి ... అవును గోపీ ! పెళ్ళి అయితే యేమిటి ?"

విసుగ్గా ముఖంపెట్టి మెట్లమీద నిస్సహాయుడిలా కూర్చున్నాడు. వెంటనే దూకుడుగా ... "పెళ్ళి అహా...ఎంత ముచ్చటగా చెబుతున్నావ్ ! మీ నాన్నకు మీ పిన్నికి యిరవైయేళ్ళ తేడా, నీకూ నీ కాబోయే పతిదేముడికి పాతికేళ్ళ తేడా. మీ పిన్ని ఎంత సుఖపడుతుందో నీవూ అంతే సుఖపడతావు నీరదా అంతే..." అన్నాడు.

"సుఖమంటే ఏమిటి గోపీ? సుఖానికి అర్థమే తెలియదు. ఇంకా సుఖం గురించి ఆలోచన ఎందుకు...? నాకు వూహ తెలిసినప్పటినుంచీ అమ్మని, బామ్మ అత్తయ్య నాన్నగారు ముగ్గురు మాటలతో బాధించటం తెలుసు. అమ్మ ఎన్నిసార్లో చాటుగా కన్నీరుకార్చటం తెలుసు. అమ్మ సుఖంగా కాపురంచేసి స్వర్గస్తురాలయిందని నలుగురూ అన్నారు..." నీరద అంతవరకూ ఆవేశంతో చెప్పి చటుక్కున ఆగింది. మళ్ళీ నెమ్మదిగా అంది... "గోపీ ! మూడునెలల తమ్ముడిని వదలి అమ్మ వెళ్ళిపోయింది. హరిని పెంచి పెద్దచేయటమే సుఖమనుకున్నాను. నాన్నగారు ఎదురు కట్నం యిచ్చి పిన్నిని తీసుకొస్తున్నారంటే ... ఆ వచ్చే పిన్ని ఎన్నేళ్ళదో అనుకున్నాను. నాకన్నా చిన్నవయసు పిన్ని వచ్చింది ... కోరిన నగలు చీరలు అదృష్టమే తల్లీ ఆడదాని అదృష్టం. మీ పిన్నికి సుఖపడే యోగం వుండి యీ ఇంట్లో అడుగుపెట్టింది" అంటూ రోజుకు పదిసార్లు అత్తయ్య అంటూవుంటుంది. అదే నాకు తెలుసు. ఆడపిల్ల ఆపై ఆలోచించటం భావ్యంకాదు. నాన్నగారు ఒక్కమాట చెప్పారు. 'మీ పిన్నిని నేను సుఖపెట్టటంలేదా ? అతనేం పరాయివాడా. స్వయానా మీ పిన్నికి పెద్ద అన్నగారు. అతనికి అసలు పెళ్ళి చేసుకునే వుద్దేశ్యమే లేదుట. ఆ వున్న ఇద్దరు పిల్లలకు ఆడతోడు వుంటుంది అనిట. బోలెడు ఆస్తి వుంది. బాగా సుఖపడతావు.' ఇదీ గోపీ నాన్నగారు చెప్పింది. ఇహ నాకంతా సుఖమే గోపీ అంతా సుఖమే..."

మరి కాసేపు వుంటే తన కన్నీళ్ళు గోపీ

(31 వ పేజీ చూడండి)

చూస్తాడు. అందుకే బిందె చంకన యిరికించుకుని వేగంగా వెళ్ళబోయింది.

"నీరదా!" గోపీ కేకతో నీరద అడుగు కదపలేకపోయింది.

"నీరదా! నిజంగా నీకు భూదేవికున్నంత ఓర్పు వుంది. మరికాసేపు వుంటే యెక్కడ బైటపడిపోతానో అని వెళ్ళటానికే లేచావు. అవునా? పోనీలే ఆ సంగతి వదిలెయ్యి. నేనెందుకు రమ్మన్నానో అడిగావా?"

"ఇప్పుడు అడగనా గోపీ!" శాంతంగా అడిగింది నీరద.

"బాగుంది. నేను అడగమంటే అడుగుతావా? కనీసం వూహించగలవా, ఎందుకు రమ్మన్నానో?"

"మన యిరువురిమధ్య చిన్నతనంనుంచీ అరమరికలు లేకుండా వున్నాము కాబట్టి నా పెళ్ళి అయేలోపల చూద్దామని పిలిచివుంటావు. నా పెళ్ళి గురించి విశేషాలు తెలుసుకుందామని అనుకొనుంటావు."

"కాదు ... యీ పెళ్ళి నీవు చేసుకోవద్దని గట్టిగా చెప్పాలని పిలిచాను."

"ఇందుకా గోపీ, నీవు పిలిచింది..."

నీరద అడిగిన ప్రశ్న తుఫాను రాబోయేముందు ప్రశాంతత సూచన అనిపించింది గోపీకి. "ఈ విషయం చెప్పటానికే పిలిచాను." తెల్లబోతూ ఓ అడుగు ముందుకు వేశాడు.

వెలవెలబోతున్న సంధ్యాకాంతిలో పాలిపోయినట్లున్న (తెలతెలబోతున్న) గోపీ ముఖంవైపు చురుకుగా చూచింది నీరద.

"గోపీ! తాంబూలాలు పుచ్చుకున్న పెళ్ళి పీటలమీద ఆగిపోయిన పెళ్ళితో సమానం ఆడదానికి. కన్య తలితండ్రుల చాటున భార్య భర్త చాటున వుండాలి. అదే ఆడదానికి సుఖం, మరో విధంగా రక్షణకూడా ... మన పురాణాలు, మన సమాజం అన్నీ ఇదేమాట వుశ్చరించాయి. పోనీ ... నీవన్నట్లు నాకీ పెళ్ళి వద్దు అంటాను. అప్పుడు నేను సుఖపడతానా? నేనున్నానంటూ చేదోడు ఎవరైనా నిలుస్తారా? ఆడదానికో అర్హత, వ్యక్తిత్వం కూడానా? ప్రతిక్షణం చస్తూ రోజులు గడపటమే ముక్తి మోక్షం. ఇది ఆడదాని దౌర్భాగ్యం కాదు సమాజం ఇచ్చిన కానుక. అంతే గోపీ అంతే."

ఊపిరి పీల్చుకోటానికా అన్నట్లు ఒక్కసారి ఆగి తిరిగి అంది.

"గోపీ! వంశానికి మచ్చలేని పని, నాకు చెడు పేరు రాని పని యేదయినా వుంటే చెప్పు గోపీ! అప్పుడు నీమాట వింటాను. ఇలాంటి సలహామటుకు ఎప్పుడు ఎవరికి యివ్వకు."

గోపీ అమాయకత్వానికి జాలిపడుతూ శాంతంగా అంది.

గోపీ ఏదో చెప్పటానికి నోరు తెరిచాడు. నీరద యీలోపలే అడ్డుతగిలింది.

"గోపీ! వయసులో నాకంటే పెద్ద అయినా, నీ మనసు పసితనం పోకడలు పోతున్నది. పూర్ణ వ్యక్తిత్వం పుణికిపుచ్చుకున్నవాడు నీ సలహా యేదయినా సంతోషంతో స్వీకరిస్తాను. వస్తా గోపీ యిప్పటికే చాలా పొద్దుపోయింది."

విముక్తి

(19 వ పేజీ తరువాయి)

మారు మాట్లాడటానికి అస్కారం ఇవ్వకుండా నీరద వెళ్ళిపోయింది.

"నీరదా! నీ మనసో అగాధం. ఒడ్డున నుంచొని అగాధం లోతు తెలుసుకోబోవటం ఎంత హాస్యాస్పదం? నేను ఆ పనే చేశాను. (నేను అదే చేశాను)."

నీరదపోయినదిక్కేచూస్తూ అనుకున్నాడుగోపీ.

* * *

దొడ్లో అరుగుమీద కూర్చుని నీరద జాజి పూలు మాల కడుతున్నది.

నీరద దగ్గర కూర్చున్న విమల ఒక్కోపూవు అందిస్తున్నది.

ఏమాట అయినా చటుక్కున ముఖాన అనగల విమల యేదో విషయం అక్కను అడగటానికి తటపటాయిస్తున్నది. అక్క ముఖం పరీక్షగా చూస్తూ ఆలోచిస్తున్నది.

అక్క మనసులో ఏముందో ఆ దేముడికికూడా తెలియదేమో? పైకి అంత నిర్మలంగా వుండటం నాబోటిదానికి అసాధ్యం. ఏదయినా జరగరానిది జరిగితే ఆ విషయం గురించి మనసులో అయినా... తర్జనభర్జన, ఆవేదన ... తీవ్ర ఆలోచన కలుగుతాయే, అక్కకు అదేమీ లేనట్లు వుంది. నిజంగా లేదా? నేను వూహించింది పొరపాటా?

విమల పూలు అందించకపోవటంతో నీరద తలయెత్తి చూచింది.

పళ్ళెంలో పూలు కెలుకుతూ కళ్ళార్పకుండా తననే చూస్తున్న చెల్లెలిని చూచి "నా ముఖాన కోతులేమైనా ఆడుతున్నాయా, విమలా?" నవ్వుతూ అంది.

అక్క ఇంత నిండుగా ఎలా నవ్వగలుగుతున్నది?

ఆ మాటే అడిగింది. "అక్కా! ఎలా నవ్వగలుగుతున్నావు?"

"అదేం ప్రశ్నే విమలా?"

విమల దానికి జవాబు చెప్పలేదు. "నే నొకటి అడుగుతాను నిజం చెబుతావా అక్కా?" అంది పూలు అందిస్తూ.

"ఊ!"

"మొన్న సాయంత్రం రంగనాయకుని గుడిలో గోపీ నెందుకు కలుసుకున్నావు?"

నిశ్చలంగా ఉన్న నీటిలో బెడ్డ వేస్తే ఒక్కసారి నీరు చెదిరి మళ్ళీ మామూలు అయినట్లు లిప్తపాటు నీరద కలవరపడి అంతలోనే సర్దుకుంది.

"నీకేనా యీ సంగతి మనింట్లో అందరికీ తెలిసిందా?" విమల కళ్ళలోకి గుచ్చిచూస్తూ అడిగింది నీరద.

"ఎవరికి తెలిసినా ఎంత రభస అవుతుందో తెలుసుకదా, నా ఒక్కదానికే తెలుసు."

"యీ సంగతి నీ మనసులోనే వుంచుకోవాల్సింది." నీరద స్వరం బొంగురుగా వచ్చింది.

"నే నెవరితో చెప్తాను? నిన్నే అడిగాను. ఎందుకు కలుసుకున్నావు అక్కా?"

నీరద చెప్పటమా, మానటమా, అన్నట్లు ఆలోచనలో పడిపోయింది.

విమల అక్కను చేతితో కుదుపుతూ. "చెప్పక్కా?" అంది.

నీరద విమలవైపు ఓసారి చూచి "చెప్పదగ్గ విషయం ఏమీలేదు" అంది. పొడిపొడిగా

విమల వూరుకోలేదు "పోనీ చెప్పదగని విషయం వుందా?" అన్నది

"విమలా?"

"ఎందుకక్కా అరుస్తావు యిక్కడే వున్నాగా?"

విమలా అని పెద్దగా అరచినందుకు నీరద సిగ్గుపడింది. తదేకంగా మాలపై దృష్టి నిలిపి మాల కడుతూ వుండిపోయింది.

పది నిమిషాలు మౌనంగా గడిచిపొయ్యాయి

"అక్కా! యీ పెళ్ళి నాకు యిష్టం లేదని చెప్పరాదుటే." విమల పూలు అందిస్తూ అంది

"నువ్వు అదేమాట అంటున్నావా విమలా!" చేతిలోంచి జారిపడిన మాలను తిరిగి చేతిలోకి తీసుకుంటూ నీరద అంది.

"అంటే ... యిదేమాట నీతో ఇంకొకరు అన్నారన్నమాట...?" విమల ప్రతి మాట నొక్కి పలుకుతూ అంది.

నీరద మునిపంటితో (పెదవి) కొరుకుతూ వుండిపోయింది.

విమల తనముందు వున్న పూల పళ్ళాన్ని పక్కకునెట్టి నీరద దగ్గరగా జరిగి బుజంమీద చెయ్యి వేసింది. "అక్కా! నువ్వు తిట్టినా కొట్టినా భరిస్తాను. నువ్వా మునలాడిని చేసుకోటం భరించలేను." బాధగా అంది. అంతలోనే ఆవేశంగా ... "అక్కా! యింత అన్యాయం నాకే జరిగితే ఏం చేస్తానో తెలుసా? వీళ్లందరి రోగం కుదిరేటట్లు కులము గోత్రము లేనివాడితో లేచిపోతాను."

నీరద చటుక్కున విమల నోరు చేతితో మూసేసింది. "విమలా! యేమిటా అర్థంలేని వాగుడు. నలుగురూ వింటే ఏమనుకుంటారు? పళ్ళ దగ్గిరుంచుకుని మాట్లాడు" అంది.

తెలంగాణాకు,
రాయలసీమకు
ఆంధ్రపత్రిక
మీ మీ ప్రాంతాలకు చెందిన తాజా వార్తలతో ఇప్పుడు ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి వెలువడుతున్నది చందాదారులుగా చేరండి!

రేట్లు:

సంవత్సర చందా	95—20
6 మాసాలకు	47—60
3 మాసాలకు	24—30

చందా కట్టవలసిన చిరునామా
మానేజర్ ఆంధ్రపత్రిక: బషీర్ బాగ్, హైదరాబాద్-500029.

విముక్తి

'అక్కా! నువ్వు తెచ్చిపెట్టుకొన్నదానివి అందుకే ఆ భగవంతుడుకూడా నీకు జరిగే అన్యాయానికి కళ్లప్పగించి వూరుకున్నాడు అసలు నలుగురు అంటే ఎవరు? మనబోటివాళ్లు నలుగురు అదే సంఘం అంతేనా? పెళ్లి చేసుకోటం నలుగురి కోసం కాదు మనకోసం, మన సౌఖ్యంకోసం ఈ నలుగురికోసం ముసలాడినయినా కుష్ఠురోగినయినా పెళ్లాడటానికి ఆమోదించటం తనకి తాను వంచించుకోవటమే పోనీ, ఒక్కమాటకు జవాబు చెప్పు! మనస్ఫూర్తిగా యీ పెళ్లికి ఒప్పుకున్నావా?''

నీరద మాట్లాడలేదు ఎక్కువపడ్డ దారాన్ని జాగ్రత్తగా తియ్యటంలో పడింది

నీరద జవాబు చెబుతుందని కాసేపు చూచింది విమల

'దారం తెగకుండా ముడి విప్పటానికి ఎంత శ్రద్ధ చూపిస్తున్నావో, ఎవరి భవిష్యత్తు వారు అంత శ్రద్ధగా తీర్చిదిద్దుకోవాలికదా అక్కా!''

నీరద మాట్లాడలేదు

మాట్లాడుతుందని కాసేపు చూచింది, విమల

తిరిగి విమలే మాట్లాడక తప్పలేదు

''అక్కా! నాన్నగారిని పెళ్లాడి పిన్ని యెంత సుఖపడుతుందని నీ అభిప్రాయం'' అంది

యీ తడవ కూడ నీరద పెదవి విప్పలేదు

విమల హేళనంగా నవ్వింది 'నువ్వు మాట్లాడవు అక్కా! నాకు తెలుసు యీ సంగతి బాగా తెలుసు అందుకే ఎంతో ఆలోచించి మరీ చెబుతున్నానక్కా! పెద్దల మాట వినటమే బుద్ధిమంతుల లక్షణం అనుకుని అన్నింటికీ తల వూపకూడదు చిన్నవాళ్ళను తీర్చిదిద్దవలసిన పెద్దలు తప్పు పనులు చేస్తుంటే అది తెలిసీ చిన్నవాళ్ళు వూరుకోకూడదు బుద్ధి చెప్పాలి గుణపాఠం నేర్పాలి'' అంది

''బాగుంది'', నీరద తిరిగి పూలు కడుతూ ఏ భావం వ్యక్తం చేయకుండా అన్నది

'నీ కసలేం తెలియదు అక్కా! అందుకే యింత పెద్ద విషయాన్ని అతి తేలికగా తీసుకుంటున్నావు నాన్నగారిని పెళ్లాడి పిన్ని సుఖపడుతుందనుకుంటున్నావా? ఉహూ, సుఖపడటంలేదు లోలోపల కుమిలిపోతున్నది ''

విమల మాటలకు నీరద అడ్డుతగులుతూ అంది ''తెలిసీ తెలియకుండా మాట్లాడకు విమలా?''

''అక్కా! నీకున్నంత శాంతం లేకపోయినా తొందరపాటు లేదు నిజ్జం తెలిసే మాట్లాడుతున్నాను ఎన్నిసార్లో పిన్ని ఒంటరిగా కుళ్ళి కుళ్ళి ఏడ్వటం చూశాను ఎవరూ తన ఏడుపు చూడకుండా జాగ్రత్త పడేది అంతే నాన్నగారు పిలిస్తే వెంటనే వెళ్ళేది కాని ఆ సమయంలో పిన్ని ముఖంలో భావాలు చదివావా? యీ ప్రపంచంలో వున్న వేదన కసి, అసహ్యము, అసహాయత, అన్నీ పిన్ని ముఖంమీదనే చోటు చేసుకోటం చూశాను ఆడదానికి కావలసింది ఐశ్వర్యము అంతస్తులు కాదు అనుకూలమైన దాంపత్యము''

నీరద ఆశ్చర్యపోతూ ''యిన్ని విషయాలు ఎలా తెలుసే విమలా? యింత చిన్నదానివి?'' అంది

''విషయం అవగాహన కావటానికి వయస్సే రావాలా? వయసు ప్రధానం కాదు అవగాహన శక్తి వుంటే చాలు కొన్ని విషయాలు కొందరికి చెప్పకుండానే తెలుస్తాయి కొందరు పెద్దలకు తెలియనివి పిన్నలే తెలుసుకుంటున్నారంటే? నువ్వే ఆలోచించు అక్కా!''

''నువ్వు చెప్పింది పిన్ని విషయంలో నిజమేనా విమలా?'' మాట మార్చేస్తూ అంది నీరద

''నిజం కాదని ఎలా అనుకుంటున్నావు? మనింటికి తరుచు వచ్చే పేరిశాస్త్రిగారు, రామచంద్రయ్యగారు, శంకరరావుగారు, ఉదాహరణ వాళ్ళనే తీసుకో వాళ్ళను చూడంగానే నాన్నగారు గుర్తుకు వస్తారు ఆ వయసు వాళ్ళను చూస్తే పెద్దలు గుర్తుకు రాక పిన్నలు గుర్తుకు వస్తారా? - బాబయ్యగారూ!'' అని పిలవబుద్ధి వేస్తుంది అదే మురళి, రఘునాధం మాష్టారు, చంద్రం, ఉమామహేశ్వరంని చూస్తే చెడు ఊహలు కాకపోయినా స్నేహభావము, సిగ్గు లాంటి అనుభూతులు కలుగుతాయి పిన్నికి పూర్తి స్వాతంత్రం వుంటే కోరి నాన్నగారిని పెళ్లాడేదా? ఇప్పుడు ని సంగతే చూద్దాము నీ ఇష్టంవచ్చినవాడిని చెప్పు వివాహం చేస్తానని నాన్నగారు మాటమాత్రం అంటే ని అంతట నీవు ఈ ముసలాడిని పెళ్లాడటానికి

జీవితంలో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే అనేక మధుర క్షణాలుంటాయి

తలనొప్పి మూలంగా మీ ఆనందాన్ని పాడుచేసుకోవద్దు

2 ఆస్ప్రో తీసుకోండి

మైక్రోఫైన్ ఆస్ప్రో నొప్పిని అతిశీఘ్రంగా తొలగించును

ASPRO

Nicholas

AG 83 TL

ఒప్పుకోనేదానివా? చెప్పు అక్కా చెప్పు?" విమల ఆవేశంగా అంది.

విమలకి పెంకితనము మొండితనము తప్ప యేమీ తెలియదు. ఉత్త పసిపిల్ల అనుకుంటున్న నీరద, యిప్పుడు విమల మాటలు మానసికంగా ఎంత పెరిగిందో గ్రహించిన నీరద ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవిచేసి చెల్లెలివంక చూస్తూ వుండి పోయింది.

"ఇందులో అంత ఆశ్చర్యంపొందే సంగతి ఏముంది అక్కా? తండ్రి వయసువాడు నీ బుజం మీద చెయ్యివేసి మాట్లాడితే వంటిమీద గొంగళి పురుగు పాకినట్లు వుంటుందికాని మరో భావం కలుగుతుందా? కావాలంటే పిన్నిని ప్రతి నిమిషం కనిపెట్టిచూడు...ఎంత సుఖపడు..."

"విమలా?"

చాలాసేపటి నుంచి గుమ్మం అవతలగా నుంచుని వీళ్ళ సంభాషణ వింటున్న అవధాని, నాలుగు ఇళ్ళకు వినపడేటట్లు కేకవేశాడు.

అవధానికి అంత దూరాన నుంచున్న శారద గిర్రున తిరిగి లోపలికి పోయింది.

విమల నిర్లక్ష్యంగా నుంచుంది. నీరద ఒణికి పోతూ విమలకు అడ్డంగా నుంచుంది, జరిగే పరిణామం వూహిస్తూ.

అవధాని ఒక్క అంగలో లోపలికి వచ్చి ... (గడపదాటి వచ్చేశాడు) ... అడ్డువచ్చిన నీరదను పక్కకునెట్టి విమల బుగ్గలపై టపటప కొట్టాడు.

"ఏమే! ఆడముండవు, పరాయి యింటికి వెళ్ళవలసినదానివి నీలో యిన్ని వూహలు దాగివున్నా యన్నమాట...? అభం శుభం ఎరగనిదానికి నూరి పోస్తున్నావా? ఇంకా పసితనం చేష్టలని ఎవరింటి కెళ్లినా చూచీ చూడనట్లు వూరుకున్నాను. ఇంత తెగించినదానివని తెలిస్తే, ముందు నీ పెళ్లే చేసే వాడిని. నన్ను చేసుకుని మీ పిన్ని కష్టపడు తున్నదా? చెప్పవే చెప్పు?"

విమల మాట్లాడలేదు. కళ్ళు మూసుకుని దెబ్బలు భరిస్తున్నది. తండ్రికి రెండుసార్లు అడ్డం పోయిన నీరదకు కూడా రెండు దెబ్బలు పడ్డాయి

"నాన్నగారూ! మీకెంత మొండితనము, అహంకారము, ఉన్నాయో నాకూ అంత పట్టుదల, కోపము వున్నాయి. అక్క సుఖపడటానికి యింత చిన్నా పెద్ద దండనే భరించగలను కాని.. మీకన్నా వయసులో పెద్ద అయ్యిన ఆయనకు అక్కనిచ్చి పెళ్లి చేస్తే అది ఎలా తప్పించాలో నాకు బాగా తెలుసు నాన్నగారూ బాగా తెలుసు." విమల స్థిరంగా నిలబడి ధైర్యంగా చెప్పింది.

"బాగా తెలుసూ? బాగా? ఏం చేస్తావేం?" అవధాని కూతురు రెక్క గట్టిగా పుచ్చుకుని అంత కన్నా గట్టిగా అడిగాడు.

"అక్క సుఖం కోసం చిన్న త్యాగం చేస్తాను. నన్ను చూచి యీ ఊళ్ళోవాళ్ళు... ఎవరూ... ఎప్పుడు... గుండెలమీద కుంపటిలా కూతురు ఎదిగి వున్నా ముసలాడికి యివ్వకుండా వుంటారు కోరి ఎవతీ ముసలాడిని చేసుకోదు. అథవా చేసుకున్నా ఏవో భయంకర పరిస్థితులవల్లే అనుకోవాలి. సాలె గూడు లాంటి దానిలో ఈగ చిక్కినట్టే ఆడపిల్ల దారీ తెన్నూ కానరాక బందీ అవుతుంది.

అక్క పెళ్లి ఎలా తప్పిస్తావని కదా నాన్న గారూ, మీకు కావలసింది? అదేమంత పెద్ద కష్టం కాదు. అక్క పెళ్లికి గంట ముందే నా శవం గుండాలమ్మ చెరువులో తేలితే చాలు."

అవధాని చేతిలో ఉన్న తన చేతిని గుంజుకొని విసురుగా వెళ్ళిపోయింది విమల.

అవధాని తేరుకోటానికి చాలాసేపు పట్టింది.

* * *

మధ్యాహ్నం ఒంటిగంట అయింది.

అవధాని భోజనం కాంగానే నడవాలో ఉయ్యాల బల్లమీద కూర్చుని తమలపాకులు నమలటం అలవాటు.

శారద ఆకులకు సున్నం రాసి యిస్తుంటే అందుకుంటూ (పర పర) నములుతూ ఆలోచిస్తు న్నాడు.

అవధాని భార్య వైపు చూసి... "నీరదను పిలు" అన్నాడు. శారద అలాగే అన్నట్లు తల వూపి వెళ్ళబోతుంటే... "యిదో మాట... అమ్మడు భోంచేస్తుంటే ఆగి పిలుచుకురా!" అంటూ ఉయ్యాలబల్ల కడ్డంగా వాలిపడ్డాడు.

శారద నీరదను వెంటపెట్టుకొచ్చేటప్పటికి చిన్న కునుకుకూడా తీశాడు.

వంటింట్లో పనేం లేనందున విసినకర్ర చేత బుచ్చుకుని వీళ్ళ వెనుకనే వచ్చింది సుబ్బమ్మ.

అడుగుల సవ్వడి వింటూనే లేచి కూర్చున్నాడు అవధాని. ఆవులిస్తూ నోటిదగ్గర చేత్తో చిటికలు వేస్తూ "హా, ఆ..." అంటూ నీరదవైపు చూచాడు.

ఏ ఉపోద్ఘాతము లేకుండానే. "అమ్మడూ! పై శుక్రవారం పెళ్లికి ముహూర్తం పెట్టించాను" అన్నాడు.

నిమిత్తమాత్రురాలిలా తల వంచుకు నుంచుండి పోయింది నీరద.

శారద ఓరకంటితో నీరదను చూచి తల తిప్పుకుంది గోడమీద పటంవైపు.

కూతురు ఏదయినా చెబుతుందేమో అని అవధాని నీరదవైపు చూస్తున్నాడు.

వీపుమీద చెంగు తొలిగించి విసినకర్రతో పర పర వీపు గోక్కుంటూ... "దానితో చెప్పేదేముం దిరా అవధానీ?" అంది సుబ్బమ్మ.

శారద కలగజేసుకుంది... "అదేమిటి పెళ్లయేది నీరదకు. చెప్పకపోతే ఎలా తెలుస్తుంది? చెప్ప నీయండి" అంది.

అవధాని భార్యవైపు తృప్తిగా చూశాడు.

"అమ్మడూ! రాఘవయ్యతో నీ పెళ్లి కావటం ఖాయం. పిచ్చి పిచ్చి ఆలోచనలు మటుకు చేయకు. విమలను బుచ్చి కక్కాయితో విశాఖపట్నం ఎందుకు పంపించానో తెలుసా? అదక్కడే వుంటే మంచిదని... అసాధ్యపు పిల్ల వివాహం చెడగొట్టినా కొట్టకలదు.

రాఘవయ్యతో నీ వివాహం తలపెట్టనని అను కొనే ధైర్యంగా ఊరు వెళ్ళింది. అది మళ్ళీ వచ్చే టప్పటికి... నీ మెడలో ఆ మూడు ముళ్ళూ పడి పోతేకాని నా కాలూ చెయ్యి ఆడదు."

మధ్యలో సుబ్బమ్మ కలగజేసుకుంటూ ... "అయినా చిన్నపిల్ల. దాని మాటలకు భయపడే దేమిటిరా?" అంది.

"అమ్మమ్మ ... అలా అనకు. అది పిల్లా? పిడుగుకాని. చిన్నప్పటినుంచీ చూస్తున్నాను. దానిది ఎంత మొండితనమో నాకు తెలియదూ? అన్నంత పనీ అక్షరాలా చేసి చూపిస్తుంది. అక్క మెడలో మనువుతాడు చూచిందంటే ఇహ నోరు మూసు కుంటుంది." అన్నాడు.

సుబ్బమ్మ కొంగు పరచుకుని వాలిపడింది, విసనకర్రకు పని కల్పిస్తూ...

"ఈ కాలం మరీ విడ్డూరాలు. వెధవ (అగాయిత్యాలు), ఎదిరింపులు ఎక్కువయాయి. నాకూ ఆయనకు నలభై ఏళ్ళ తేడా? ఆయు ర్దాయం తీరి ఆయన దోవ ఆయన చూచుకున్నారు ఉన్నన్నాళ్ళూ మాకేమయింది?" అంది ఆవులిస్తూ.

"దీనికే నాకూ కాస్త తేడా లేదూ? మాకు మటుకు ఏమయింది?" భార్యవైపు చూచి అవధాని అన్నాడు.

నీరద తల పైకి ఎత్తలేదు. అలాగేనుంచుంది.

"చూడు అమ్మడూ! నేను చెప్పేది జాగ్ర త్తగా విని అవగాహనచేసుకో. మందలించి చెప్ప టానికి పసిపిల్లవుకావు. విమల ఇంకా ఏం చెప్పిందో యేమిటో అన్నీ మరచిపో.

ఆనాడు నాదగ్గర చాలా డబ్బు వుంది. ఎదురు కట్నం యిచ్చి మీ పిన్నిని తీసుకురాగలిగాను. పంటమీద నష్టంరావటం, కోర్టులో కేసు నెగ్గక పోవడంతో సంసారం జరపటానికి తాకట్టు పొలం విడిపించటానికి రాఘవయ్య దగ్గర పదివేలదాకా తీసుకురాక తప్పలేదు. అతగాడేం పరాయివాడు గాదు. స్వయాన మీ పిన్ని అన్నగారు.

ఇలాటి పరిస్థితులలో కట్నం యిచ్చి నీ పెళ్లి చేయటం సాధ్యం అయే పనికాదు. నీకా ఇరవై ఏళ్ళ దాటాయి. కట్నం లేకుండా పెళ్లాడేవాడు మరో పదేళ్లకు కూడా దొరకడు. రాఘవయ్య అంతటి వాడు. ఇచ్చిన డబ్బు వదులుకొని కోరి నిన్ను పెళ్లాడుతానని కబురంపడంచే అది నీ అదృష్టం చిన్నపిల్లలు వున్నా చూడటానికి పని వాళ్ళు వుంటారు. పేరుకి తల్లివి అంతే.

మీ అమ్మ, నాకోసం సంసారంకోసం ఉత్తమ ఇల్లాలుగా నడచి పదిమందిచేత శభాష్ అనిపించు కుంది. నీవూ మీ అమ్మ మార్గాన నడచి నలుగురి చేత మెప్పుపొందాలనే నా తాపత్రయం. రేపు ఏం జరిగినా ఫలానావారి అమ్మాయి అంటారు. అందుకే యింతగా చెప్పటం

విమలలాంటిదాని అయోమయం వాగుడు విని యే అఘాయిత్యమో తలపెట్టావనుకో, లోకులు.. ఆ తల్లి కడుపున పుట్టవలసింది కాదు అని స్వర్గస్తు రాలయిన మీ అమ్మనుకూడా కలిపి అంటారు." అంటూ భార్యవైపుకు చూచాడు నే చెప్పింది సమంజసంగా వుందికదా అన్నట్లు.

అంతవరకు భర్తనే చూస్తున్న శారద ఉలిక్కి పడి తిరిగి సర్దుకుంది. "మీరు చెప్పింది బాగుంది. మా పెద్ద అన్నయ్య గుణం మొదటినుంచీ నాకన్నా మీకు తెలుసా? మా వదినను పువ్వుల్లోపెట్టి పూజించేవాడు. నీరద అదృష్టం. వయసు ప్రధానంటండీ! అయినా మగాడికి వయసుతో పని ఏమిటి?" గబగబ అంది.

"అమ్మడూ! ఇహ వెళ్ళు ఇది చెప్పటానికే పిలిచాను"

అవధాని అనంగానే ఎవరో తరుముతున్నట్లు అక్కడనుంచి వెళ్ళింది నీరద సరాసరి తన గదిలోకి వెళ్లి తలుపులు లోపల బిగించుకుంది అంతవరకూ బలవంతాన ఆపుకున్న కన్నీళ్లు బుగ్గలమీద నుంచి ఏకధారగా కారుతుంటే మంచంమీద పడి దిండులో ముఖం దాచుకుంది

నీరద మదిలో యేముందో, అంతరంగంలో ఎన్ని అల్లకల్లోలం జరుగుతుందో భగవంతుడికే తెలియాలి

"విమలా! విమలా!" కన్నీళ్ళతో దిండు తడి చేస్తూ పదే పదే అనుకుంది నీరద అసహాయురాలిలా

* * *

పెండ్లికొడుకు రాఘవయ్య అభ్యంతరం చెప్పటంవల్ల అవధాని కూతురు పెళ్ళికి పెద్దగా ఎవరినీ పిలవలేదు అయినా ? పెళ్లి పెళ్లే, పిలిచి నంతవరకూ వచ్చినవాళ్ళతో పెండ్లిపందిరి నిండి పోయింది

పెండ్లిపీటలపై కూర్చున్న రాఘవయ్య భారీ మనిషి తగిన లావుతో వుండటంవల్ల వృధాప్యం చాయలు తక్కువతో పోతపోసిన ఉత్సవ విగ్రహంలాగా కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాడు

అవధాని పెళ్లిపందిట్లో కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు కూతురి మెడలో మూడు ముళ్ళు పడితేకాని ఆ కంగారు తగ్గేటట్లు లేదు

పెళ్లికి వచ్చిన పెద్దలెవరూ పెళ్లికొడుకు రాఘవయ్య గురించి విడ్డూరంగా గుసగుసలు ఆడటం లేదు బూజుపట్టిన పాత సాంప్రదాయాలను శిరసా వహిస్తున్న పల్లెటూరు ప్రజ అక్కడివాళ్ళు యువ తరంవారు పెద్దలతో వచ్చినా పసితనం వదలని భావాలు గలవారేను విశాల హృదయాలు శరీరంకే గాని మనసుదాకా సోకనివారు

పెళ్లికి అడ్డు తగిలేవారు లేకపోవటంతో పెళ్లి తంతు సక్రమంగా మొదలయింది

శాస్త్రిగారు మంత్రాలు ఆపేసి ఆడంగులకేసి తిరిగి, "పెళ్లికూతురిని తీసుకురండ్రా!" అన్నాడు

పట్టుచీరలు రెపరెప లాడించుకుంటూ లోపలికి వెళ్ళిన ముత్తయిదువులు, ఘొల్లుమంటూ పందిట్లోకి వచ్చారు

"పెళ్లి యిష్టంలేక పెళ్లికూతురు ఏదో మింగిందిట ?" ఎవరో మరెవరితోనో అంటున్నారు

హడావిడిగా అటు వెళుతున్న ఒకాయన వీళ్ళ మాటలు విని. "పెళ్లికూతురు కాదు పెళ్లి కూతురు సవతితల్లి మింగింది" అంటూ చెప్పి వెళ్లిపొయ్యాడు

మరో నిమిషంలో శారద గది దగ్గర గుమిగూడారు, రాఘవయ్యతో సహా

శారద నోట్లోంచి నురుగు వస్తూంది కళ్లు మూతలుపడి వున్నాయి పెదవులుమటుకు కదిలిస్తున్నది. రెండు పిడికిళ్లు మూసుకుని వున్నాయి. పక్కగా చితగ్గొట్టబడిన గన్నేరుపప్పు, గాజుగ్లాసు గుండ్రాయి వున్నాయి.

విముక్తి

"నిన్నే పలవరిస్తున్నది." అని చెప్పటంతో నీరద పరుగున పిన్ని దగ్గరకు వచ్చింది "పిన్నీ! పిన్నీ!" అంది మొదటిసారిగా శారదను.

శారద పెదవులు కదులుతున్నాయికాని మాట పైకి రావటంలేదు బలవంతాన కళ్లుతెరిచి నీరదను చూచి వెంటనే కళ్లు మూసుకుంది

విఫల ప్రయత్నంమీద చేతులు కదిలించి నీరద వడిలో వేసింది తన చేతులు. మూసివున్న గుప్పెట లావుగా వుండటం చూచి "ఏమిటి పిన్నీ ?" అంది నీరద శారద చేతులు తన చేతిలోకి తీసుకొని

శారద గుప్పెట విడిపోయింది ఎడంచేతితో వున్న గన్నేరుకాయ కిందపడింది కుడిచేతిలో వున్న మడతలు పెట్టబడ్డ కాగితం నీరద చేతిలోకి జారింది వెంటనే శారద చేతులు అచేతనంగా వాలిపొయ్యాయి

"పిన్నీ!" అంటూ నీరద దోసిట్లో ముఖం దాచుకుంది

"అదేమిటో చదవండ్రా!" కాస్త గోల అణిగిం తరువాత ఎవరో అన్నారు మరెవరో ఆ కాగితం మడతలువిప్పి పెద్దగా చదవటం మొదలు పెట్టారు

'నేరం' మీద దాడులు

జపాన్‌లో అంతకంతకు పెరిగిపోతున్న నేరాలను అణిచివేయాలన్న సంకల్పంతో జపాన్ పోలీసులు కనీ వినీ ఎరుగనంత పెద్ద ఎత్తున దాడి ప్రారంభించారట ఈ దాడిలో 1700 మంది పోలీసులు పాల్గొన్నారు వీళ్ళు ఒకేసారి 245 ప్రదేశాల్లో దాడి జరిపారు 700 మిలియన్ ఎన్‌ల విలువగల మారక ద్రవ్యాలు, 83 ఆయుధాలు పట్టుబడ్డాయట 251 మందిని పోలీసులు అరెస్టు చేశారు

నీరదా!

నేను నీకు తల్లిని కాకపోయినా తల్లి స్థానంలో ఉన్నదాన్నేనమ్మా! కాకపోతే యేడాది చిన్నదాన్ని అంతే నువ్వు నన్ను పిన్నీ అని పిలవటానికి ఎంత బాధపడేదానివో, తెలుసుకోలేనంత మంద మతిని కాదు సమాన వయస్కులు కావటమే కావచ్చు యిరువురిమధ్య అడ్డుగోడ పెద్దదే వుంది అందుకే మనము విప్పుకోలేకపోయాము

వివాహం అనేది నూరేళ్ళ పంట ఊహా సౌధంలో రాకుమారుడు బంగారు కలలు ఫలించాలంటే పిన్నల మనసు పెద్దలయినా గ్రహించాలి లేక పిన్నలు పెద్దలను ఎదిరించాలి ఆ రెండూ నాలాగా నీకూ లేవు

నాకు తెగింపు లేకనే నీకు పిన్నిగా యీ ఇంట్లో అడుగు పెట్టాను అదీ ఒక అందుకు మేలే అయింది. యీ నా తెగింపే నీ భావి జీవితానికి మంచి మార్గం కావచ్చు

సిరిసంపదలే ఆడదాని అదృష్టం అని భావించే అన్నయ్య నన్ను పెళ్లాడుతానని ముందుకు వచ్చిన అందము, ఆరోగ్యము అతి మంచితనము తప్ప .. పైసాలేని మామయ్యను మాయమాటలతో మిలటరీలోకి పంపి నన్నిక్కడికి పశువును తోలినట్లు తోలాడు.

ఈ కొద్దిరోజులలోనే నూరేళ్ల సంసార సౌఖ్యం, సంతృప్తి రుచి చూచాను. ఇలాంటి వివాహాల వల్ల లభ్యమయ్యే ఆనందం పొందివుండీ నిన్ను చూస్తూ చూస్తూ యీ సాగరంలోకి ఎలా పంపను చెప్పు ?

చచ్చేటప్పుడయినా నిజం చెప్పు అంటారు పెద్దలు నిజం బైటపెట్టవలసిన అవసరము వచ్చింది కాబట్టి చెబుతున్నాను.

అన్నయ్య మా వదినను భార్యగా సాటి మనిషిగా ఏ విధంగానూ చూడలేదు కూర్చుంటే తప్పు నుంచుంటే తప్పుగా చూశాడు అనుమానంతో అనుక్షణం నరకం చవిచూపించేవాడు, ఆడది కాబట్టే అన్నీ భరించిందేమో ?

వదినలో సహనం నశించేటప్పటికే పిల్లల తల్లి అయింది ఓ రోజు మా పెరటి బావిలో శవం తేలింది కాలుజారి బావిలో పడింది నా భార్య అన్నాడు అన్నయ్య లోకం నమ్మినట్లే మెలిగింది కాని. పిల్లను యిచ్చి పెళ్లి చేయటానికి ముందుకు ఏ తండ్రీ అడుగు వేయలేదు

ఈ నిజం చెప్పి నీ పెళ్లి ఆపుచేద్దామనుకున్నాను. అన్నయ్యను చాటుగా బతిమిలాడాను వినకపోగా ఏమని బెదిరించాడో తెలుసా ? "నీ మామయ్యతో సంబంధం వుందని అవధానితో చెబుతాను నీ కాపురం ఏమవుతుందో ఆలోచించు నీరదను పెళ్లికి వప్పించు." అన్నాడు

లోకంలో యిలాటి అన్నగార్లూ వుంటారు నీరదా, ఈ నిజం అందరికి తెలియదు. అంతే

విమల నూరిపోసినా రెచ్చకొట్టినా నువ్వు మారలేదు విమల తెగింపుకన్నా నీ సహనం భయంకరమైనది. అది నిన్ను ఊబిలోకే లాగుతుంది. కాని సుఖశాంతులను యివ్వదు. నీ అంతరంగంలో నిరంతరం జరుగుతున్న ఘర్షణ నాకు తెలియంది కాదు. నీలాగా దైవాన్ని నమ్ముకుని మనోనిబ్బరం ప్రదర్శిస్తే నా గతే పడుతుంది అందుకు ఓ ఉపాయం ఆలోచించాను

ముందుగా. చిన్నపిల్ల అయినా విమలకు కృతజ్ఞత చెప్పుకోవాలి అనుక్షణం చస్తూ బతికే కన్నా ముక్కు మూసుకుంటే రెండు క్షణాలు చాలు ఆ ధైర్యం లేకనే యిన్నాళ్ళూ బతికాను నిజం ఆలోచిస్తే చావటానికే ధైర్యం కావాలి నీ పెళ్లి ఆగిపోవాలంటే. . విమల చెప్పినట్లు పెళ్లికి రెండు నిమిషాల ముందు శవంగా మారితే చాలు, విమల నాకో దారి చూపించింది.

ఓ పక్క నిన్ను పెళ్లికి ఉసికొల్పుతూ మరో పక్క దైవాన్ని ప్రార్థించేదాన్ని ఆత్మహత్యకు తగిన మనోబలం కలగచెయ్యమని దైవం నా మొర ఆలకించాడు. నా యీ చిన్నపని నీ పెళ్లికి ఆటంకం కలిగిస్తేచాలు. ఏ లోకంలో వున్నా ఆనందిస్తాను

నీరదా! నీకేం కానుక లివ్వలేను. నీకు నచ్చిన వరుడితో వివాహం కావాలన్నదే నా ఆశ. అది యీ నా కథవల్ల అన్నా తీరాలి. లేకపోతే కానుకగా గన్నేరు కాయ యిస్తున్నాను అందుకుని... నే, పయనించిన మార్గానే వచ్చేసేయి కాని... చూస్తూ... చూస్తూ... ఊబిలో కాలు పెట్టకు. అంతే చివరి సారిగా నే చెప్పేది.

డా. పి.వి.కె రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు

రావూస్ క్లినిక్

ఐ. బి. రోడ్, తెనాలి. ఫోన్. 700

1975-76 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేనా పుష్ప పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి 12 నెలకు మీ జీవిత ఫలితాలు రు. 5/- లకే (Rs. 5/- only) తెల్పబడతాయి

"DESTROYER"

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది. తిరిగి రాకుండ నివారిస్తుంది

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది. చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజీఅదనం పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8-00

UNITED COMMERCIAL CO,
(A. M. W. 5/75)
Beat No. 32, Flat Door 3884x
Ambala Cantt - 133001 (N. I.)

మీకు సంతానం లేదా ?

అసంఖ్య, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులనేకులు మా సలహాలచే సంతానవంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

విముక్తి

నీరదా ! ఆలోచించు నా గురించి , కాదు నీ గురించి, నీ భవిష్యత్తు గురించి

(నీ పిన్ని) అభాగ్యురాలు,

శారద -

చదవటం ముగించేసరకూ ఎవరూ పెదవి కదపలేదు. అప్పుడే చైతన్యం వచ్చినట్లు తలో మాట విసరటం మొదలుపెట్టారు. అవధాని అయితే మరో పాతికేళ్ల వృద్ధాప్యం మీద పడ్డట్టు కుంగిపోయ్యాడు

తనకోసం చేసిన త్యాగం భరించలేనట్లు శారద శవంమీద పడి "పిన్నీ ! పిన్నీ !" అంటూ ఆక్రోశిస్తున్నది నీరద.

"అంతా మోసం అవధానే ఏదో చేసి నా చెల్లెలిని చంపాడు. నే వూరుకోను" రాఘవయ్య పిచ్చిపట్టినట్లు అరుస్తున్నాడు. అంతటితో వూరుకోక అవధానిపై చెయ్యి చేసుకున్నాడు. నలుగురు అడ్డు రావటంతో...నా బొందిలో ప్రాణంవుండగా అది నా పెళ్లాం కావలసిందే పీటలమీద పెళ్లి ఆగితే ఎవడు చేసుకుంటాడో చూస్తాను. అవధాని పెళ్లాన్ని చంపాడని తెలిస్తే, దాన్ని ఎవరూ పెళ్లాడరు అవధానీ! ఇప్పుడే చెప్పు. నీకూతురు నాకే భార్యకాదా ? లేకపోతే యీ ఇల్లు, నాకిస్తానన్న యీ పిల్లను లొక్కేశావని ఎవ రడ్డం వస్తారో చూస్తాను ఏ దేవుడు అడ్డు పడతాడో చూస్తాను .."

"దేముడి దాకా ఎందుకు పోతావు ? నేనే అడ్డు పడుతున్నాను." వెంటనే ఎవరిదో కంఠ స్వరం మోగింది.

"ఎవరు నువ్వు ?" రాఘవయ్య కసిగా ప్రశ్నించాడు.

"చెప్పాలా ? అయితే విను...అవసరం అయితే నీలాంటి పదిమందిని కొనగలవాడిని. నాడు అంతరంగంలో నీరదను ప్రేమిస్తూ అదేమిటో తెలుసుకోలేని మూఢుడిని అయ్యాను. కళ్లుండీ గుడ్డివాడిని, బలముండి పిరికివాడిని. నాలాంటి వాడు...ముందుకు ఎవరొచ్చినా శారదగారికి ఈ గతి పట్టేదికాదు. నీరద అంతరంగం అవగాహన అయి నా కళ్లు తెరిపిళ్లు పడేటప్పటికి కాలాతీతం అయిపోయింది. ఇప్పటికయినా మించిపోయింది ఏమీలేదు. నీరద నా భార్య...ఎవరడ్డు పడతారో చూస్తాను" అంటూ గోపీ ముందుకువచ్చాడు.

నీరద రయ్యిన లేచి గోపీ కాళ్లను పెనవేసింది నా చేతులు ఇక్కడనుంచి ఎవరూ కదిలించలేరు అన్నట్టు.

గోపీ నీరద భుజాలు పట్టుకు ప్రేమగా లేవనెత్తుతూ...శారదవైపు జాలిగా చూశాడు. అతన్ని అడ్డగించే సాహసం ఏ ఒక్కరూ చేయలేకపోయారు.



ఎందుకు జాడ్యం ! ?

ఎ. నటేశ్వర శర్మ.

ఓ మానవ మహాశయా !
కాస్త నేలుకోవయా !
సుప్రభాతం పాడడానికి
సూర్యుడే రావాలనకోకు.
సుధాగానం కాస్త
అమోఘగీతం కావాలనుకోకు.
ఈ ఉషస్సులోనే —
నీ తమస్సును పోగొట్టుకో.
ఈ ఉదయంలోనే —
నీ హృదయాన్ని చేపట్టుకో.
నీలో —
మహత్వముంది.
ప్రాభవతా వుంది.
శక్తి ఉంది.
శార్దూల పరాక్రమమూ వుంది.
ధైర్యముంది.
ధార్మికత్వమూ వుంది.
బలముంది.
భాస్కర తేజమూ వుంది.
అయితే —
ఎందుకు నీకింత జాడ్యం
అదే యింతవరకు నాకు
అర్థంకాని గోప్యం !